అందుబాటులో ఉండి సేవ చేస్తా..

# మరోసారి గెలిపించండి

- బీఆర్ఎస్‌ది ఉద్యోగుల సంక్షేమ ప్రభుత్వం
- జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి
- రిటైర్డ్ ఉద్యోగులతో సమావేశం


ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతున్న మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 4: ఉద్యోగులు, పెన్షనర్లకు వైద్యపరంగా, ఏ సమస్య ఎదురైనా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి సేవ చేస్తానని, తనను రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని జగిత్యాల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ కోరారు. జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్స్ సంఘం కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యోగులను ఎమ్మెల్యే శుక్రవారం కలిసి వారి మద్దతు కోరారు. రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి సైతం రిటైర్డ్ ఉద్యోగులను కలిసి జగిత్యాల నుంచి సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ సర్కారు ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పక్షపాతి అని అన్నారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అద్భుతంగా తీర్చిదిద్దానన్నారు. జిల్లా కేంద్రం కావడంతో 50కి పైగా జిల్లా కార్యాలయాలు వచ్చాయన్నా రు. జిల్లా స్థాయి అధికారిని కలువాలంటే గతంలో కరీంనగర్‌కు పోవాల్సి వచ్చేదని, ప్రతి జిల్లాలో నూతన కలెక్టరేట్ నిర్మాణంతో ప్రతి జిల్లా స్థాయి అధికారి స్థానికంగా ఉంటుండడంతో పరిపాలన వికేంద్రీకరణ జరిగి ప్రజలందరికీ సత్వరమే ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. మెడికల్ కళాశాల ఏర్పాటుతో వైద్య రంగంలో సమూల మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. జిల్లాకు మెడికల్ కాలేజీ కేటాయించడం ద్వారా పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వచ్చిందని, మెడికల్ కళాశాల, మాతాశిశు దవాఖాన నిర్మాణం, జగిత్యాల నియోజకవర్గంలో 5 జూనియర్ కళాశాలలు, మహిళా డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలు, రూ.20 కోట్లతో అధునాతన సౌకర్యాలతో పొలాస వ్యవసాయ కళాశాల ఏర్పాటుతో ఎడ్యుకేషనల్ హబ్‌గా మారిందని వివరించారు. సీఎం కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వేతనాలను అందిస్తున్నారన్నారు. జగిత్యాలలో పెన్షనర్స్ భవనంలో ఆడిటోరియం నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు మంజూరు చేశామని చెప్పారు. జగిత్యాల ప్రభుత్వ దవాఖానలో క్యాన్సర్ రోగుల కోసం పాలియేటివ్ కేర్ యూనిట్‌ను ఏర్పాటు చేశామని, స్వయంగా ఇంటికెళ్లి సేవలు సైతం అందించే విధంగా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 29 లక్షల మంది విద్యార్థులకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని, 1000కి పైగా గురుకులాలు ఏర్పాటు చేసి పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యనందిస్తున్నామన్నారు. ఏటా ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివే 18 లక్ష ల మంది విద్యార్థులకు రూ.2 వేల కోట్ల చొప్పున ఇప్ప టి వరకు మొత్తంగా రూ.18 వేల కోట్ల నిధులు వెచ్చించానన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించేది బీఆర్ఎస్సే

### మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి

రాష్ట్రంలో ఉపాధ్యాయ, ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజల జీవితాల్లో పెను మార్పులు తెచ్చి జీవన ప్రమాణాలను పెంచిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు తెలంగాణ ఇంక్రిమెంట్లతోపాటు మంచి వేతనాలు వర్తింపజేశారన్నారు. చిన్న రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఉంటేనే ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. దీనిలో భాగంగానే పది సంవత్సరాల కాలంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని, మూడో సారి అధికారంలోకి తీసువచ్చి మంచి ఫిట్‌మెంట్, వేతనాలు సాధిద్దామని, జీవో 317 ద్వారా నష్టపోయిన వారికి సూపర్‌న్యూమరీ పోస్టుల ద్వారా న్యాయం చేయిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సౌకర్యాలు కల్పించిందన్నారు. వ్యవసాయానికి నిరంతరాయంగా 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తున్నదని గుర్తు చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గంగరాజం, ప్రధాన కార్యదర్శి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

# సంజయ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

### రాయికల్‌లో మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం

రాయికల్, నవంబర్ 4: రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ కుమార్‌ను రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేశ్ అన్నారు. పట్టణంలో రాయికల్ మండల మున్నూరు కాపు కుల బాంధవులతో శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పీ చైర్ పర్సన్ వసంత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంట్ అందిస్తున్నది కేవలం తెలంగాణ మాత్రమేనన్నారు. అభివృద్ధి జరగాలన్నా.. సంక్షేమం నిరంతరం కొనసాగాలన్నా.. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఆదరించాలన్నారు. నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్ని విధాలా అభివృద్ధి చేశారని, మళ్లీ మున్నూరు కాపు కులస్తులు సంజయ్ కుమార్‌ను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ రాయికల్ మండలాధ్యక్షుడు కోల శ్రీనివాస్, సర్పంచులు పాదం రాజు, నీలి మల్లయ్య, ఆకుల లక్ష్మీనారాయణ, బెజ్జంకి రమాదేవి మోహన్, ప్యాక్స్ చైర్మన్ దీటి రాజారెడ్డి, ఉప సర్పంచులు మల్లేశం, సాయిరెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొల్లూరి వేణు, అత్తినేని సాయిరెడ్డి, కోల రాజు, పడాల సత్యం, మున్నూరు కాపు నాయకులు, కుల బాంధవులు పాల్గొన్నారు.

## బాధితురాలికి ఎమ్మెల్యే సంజయ్ పరామర్శ

జగిత్యాల రూరల్, నవంబర్ 4: అంతర్గాం గ్రామానికి చెందిన అబ్బాడి లింగవ్వ ప్రమాదవశాత్తు కిందపడడంతో కాలు విరిగి దవాఖానలో చికిత్స పొందుతున్నది. శనివారం జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లింగవ్వను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ కార్యకర్తలు తదితరులున్నారు.

## బోర్నపల్లి చెక్‌పోస్ట్ తనిఖీ


పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

రాయికల్, నవంబర్ 4: బోర్నపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్‌ను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ శనివారం తనిఖీ చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని చెక్ పోస్ట్ సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు. అనంతరం రాయికల్ పోలీస్ స్టేషన్ ను ఎస్పీ తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎస్ఐ అజయ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తక్షిలా హైస్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం


విద్యార్థులకు చికిత్స చేస్తున్న డాక్టర్ శ్రీనునాయక్

జగిత్యాల టౌన్, నవంబర్ 4: జిల్లా కేంద్రంలోని కృష్ణానగర్‌లోని తక్షిలా హైస్కూల్‌లో వైద్య శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ శ్రీను నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పంటి సమస్యలు ఉన్న విద్యార్థులకు చికిత్స చేయడంతోపాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సుమారు 200 మంది విద్యార్థులకు పరీక్షలు చేశారు. అనంతరం విద్యార్థులకు నోటి, ఆరోగ్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లే..


సారంగాపూర్: రేచపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు


మోతెలో ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ వసంత, ఎమ్మెల్యే కూతురు హర్షిక

- జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత
- గ్రామాల్లో నాయకుల ఇంటింటా ప్రచారం

జగిత్యాల రూరల్, నవంబర్ 4: తెలంగాణ అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని, కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లేనని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ అన్నారు. శనివారం జగిత్యాల అర్బ న్ మండలంలోని మోతె గ్రామంలో దావ వసంత, ఎమ్మె ల్యే సంజయ్ కుమార్ కుమార్తె హర్షిక, బీఆర్ఎస్ మండల నాయకులు సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజల బాగుకోసం నిరంతరం శ్రమిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. విద్య, వైద్యం, ఐటీ, వ్యవసాయం తదితర రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. మహిళల భద్రత కోసం దేశంలో ఎక్కడ లేని విధంగా షీ టీంలను ఏర్పాటు చేశారని అన్నారు. ఎక్కడా లేని విధంగా జగిత్యాలలో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలు చేపట్టి నిరుపేదలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అండగా నిలిచారన్నారు. అలాంటి నాయకుడిని రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సురేందర్ రావు, జడ్పీటీసీ మహేశ్, సర్పంచ్ స్వప్న-రాజేశ్వర్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ జుంబర్తి శంకర్, గ్రామ


సారంగాపూర్: పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

శాఖ అధ్యక్షుడు చంద్రమౌళి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు తుమ్మ గంగాధర్, మాజీ సర్పంచ్ రమాదేవి, నాయకులు మతులపురం శేఖర్, సంగెపు ముత్తు, గంగమల్లయ్య, శ్రీను, గంగాధర్, మల్లేశం, వార్డు సభ్యులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్, నవంబర్ 4: జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్‌కు మద్దతుగా రేచపల్లి గ్రామంలో జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, సర్పంచ్ ఎడమల జయ-లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ రాచకొండ రాజేశం, యూత్ అధ్యక్షుడు సిలివేరి మదన్‌కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు బెక్కెం జమున, అర్రె లక్ష్మి, రాజకొండ రాజేశం, గ్రామశాఖ అధ్యక్షుడు దోనకంటి తిరుపతి, కోల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బల్మూరి నారాయణ రావు, మండల జాగృతి అధ్యక్షుడు బైరవేని మహేశ్, బీఆర్ఎస్ నాయకులు ఎడ్మల లక్ష్మారెడ్డి, బందెల రవి, ఒడ్నాల జగన్, సుంకం రమేశ్, సిత్తారి సంగీత్, నరెడ్ల సురేశ్, జుట్టు రాజు, కురుమ రాయమల్లు, దానవేని స్వామి, నిమ్మ వంశీ, బంద నాని, రాగిళ్ల గంగమల్లు, కలకోట రాజు, రమేశ్, సతీశ్, అర్రె ప్రేమానందం, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్, నవంబర్ 4: రేచపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం కావాలని, జగిత్యాల ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ కుమార్ రెండోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచేలా ఆశీర్వదించాలని ఆంజనేయ స్వామిని వేడుకలున్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.